# సీఎం కేసీఆర్‌కు జై కొడుతున్న యువకులు

## పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి


ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి


ర్యాలీగా వెళుతున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

పూడూరు, నవంబర్ 16: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను చూసి ఎంతో మంది యువకులు ప్రచారంలో భాగస్వాములు అవుతున్నారని పరిగి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేశ్‌రెడ్డిని పేర్కొన్నారు. గురువారం పూడూరు మండలం పెద్ద ఉంమ్మెతాల్, చీలాపూర్, దండుగడ్డ, తిమ్మాపూర్, కండ్లపల్లి, బాకాపూర్, మన్నెగూడ, ఎన్కెపల్లి, మీరాజపూర్, మైసమ్మగడ్డతాండ తదితర గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పలు సంక్షేమ పథ కాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలిచిన వెంటనే వృద్ధులకు, దివ్యాంగులకు పింఛను రూ. మూడువేలకు బదులు రూ.ఐదువేలు అందజే యనున్నట్లు తెలిపారు. గతంలో గ్రామాల్లోని మహిళలు తాగు నీటికోసం గొడవలు పడేవారని కేసీఆర్ సీఎం అయ్యాక మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇచ్చి నీటి కష్టాలను తీర్చారని చెప్పారు. రైతులకు 24గంటల విద్యుత్, రైతు బీమా, రైతు బంధు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి తదితర సంక్షేమ పథకాలను కేసీఆర్ అందజేసినట్లు గుర్తుచేశారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని అందజేస్తామని వివరించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం, జడ్పీటీసీ మేఘమాల, పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, రైతు బంధుసమితి కన్వీనర్ రాజేందర్‌రెడ్డి, ప్రభాకర్‌గుప్తా, శ్రీధర్‌గుప్తా, గోవర్ధన్‌రెడ్డి, వినోద్‌గౌడ్, శ్రీనివాస్‌గుప్తా, అదిల్, శివయ్య, సత్యనారాయణరెడ్డి, దయాకర్, వేణు గోపాల్, యాదమ్మ, నర్సింహ్మారెడ్డి, సురేందర్‌గౌడ్, శంకరయ్యగౌడ్, బాలయ్య, హకీమ్, శేఖర్‌గౌడ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**ఎమ్మెల్యే సతీమణి ప్రచారం...**

గండీడ్, నవంబర్ 16: చెప్పుడు మాటలు విని మోసపోయి కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమైతారని ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి, జానంపల్లి, కప్లాపూర్, గొల్లగడ్డ, మన్సూర్‌పల్లి తండ, కొం డాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి గండీడ్ నుం చి మహేశ్‌రెడ్డికి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మినారాయణ, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యా నాయ క్, ఎంపీటీసీ బాలకిష్టయ్య, సర్పంచ్‌లు హన్మంతు, రవికు మార్, లక్ష్మిబాయి, వనజ, శ్రీనివాస్, నాయకులు గోపాల్‌రెడ్డి, బాలవర్ధన్ రెడ్డి, రాంచంద్రారెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్, బాలవర్ధన్‌రెడ్డి, ఖాదర్, రమేశ్‌రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.


గండీడ్: కొండాపూర్ గ్రామంలో ఎన్నికల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి

# రేవంత్‌రెడ్డికి మతిభ్రమించి దాడులు



బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, సమావేశానికి హాజరైన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

కొడంగల్, నవంబరు 16 :నియో జకవర్గంలో బీఆర్‌ఎస్ ప్రభంజనాన్ని చూసి కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డికి మతిపోయిందని, ఓడిపోతాననే భయంతో దాడులకు పాల్ప డుతు న్నట్లు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మంజు నాథ ఫంక్షన్ హాల్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బొంరా స్పేట మండల బూత్ కమిటీ సమా వేశాన్ని నిర్వహిం చారు. గతంలో తొమ్మిది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి నియో జకవర్గ అభివృద్ధి చేపట్టక పోవడం వల్ల ప్రజల మధ్యకు వెళ్లేందుకు రేవంత్‌కు ముఖం చెల్లడం లేదన్నారు. కాబట్టే రోడ్‌షోతో హల్‌చల్ సృష్టించి ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయ త్నిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు రాత్రుల్లో దొంగ ప్రచా రాన్ని నిర్వహిస్తున్నారని, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలను ప్రలో భాలకు గుర్తి చేసి బలవం తంగా పార్టీలోకి చేర్చుకుంటున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బీఆర్‌ఎస్ కార్య కర్తలు కాంగ్రెస్ పార్టీ చర్యలకు చీదరించుకొని మళ్లీ బీఆర్‌ఎస్ గూటికి చేరుతున్నట్లు తెలి పారు. ప్రచారం కార్యక్రమంలో గ్రామాలకు వెళ్లినప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ స్థాయిలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరేందుకు స్వచ్ఛదంగా ముందుకు వస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ప్రజలకు అందుబాటులో ఉండక పోగా, కనీసం ఫోన్ చేసినా స్పందన లేని కార ణంగా ప్రజలు విసిగి వేసారి కొడంగల్ నుంచి తరిమి కొట్టినట్లు పేర్కొన్నారు. అధికారం లోకి రాకముందే ఈ విధమైన దాడులకు పాల్పడితే, ఆ తరువాత నియోజ కవర్గంలో ఎటు వంటి వాతా వరణం ఉంటుందో ప్రజలు ఓసారి ఆలోచించుకోవాలన్నారు. రేవంత్ గుండా యిజాన్ని ప్రోత్సహించే విధంగా ప్రవర్తిస్తున్నారని, యువతను మద్యం మత్తులో ఉంచి దాడులకు పాల్పడే విధంగా చర్యలు తీసుకొంటున్నట్లు ఆరోపించారు. ఖబడ్దార్ రేవంత్‌రెడ్డి ప్రజా స్వామ్యాన్ని గౌరవించి ప్రతిదా డులకు పాల్పడ టం లేదని, ఇదే విధంగా కొనసాగితే బీఆర్‌ఎస్ నాయకులు తిరుగబడితే కాంగ్రెస్‌కు నియోజకవర్గంలో పుట్టగతులుండవని హెచ్చరించారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయి నియోజకవర్గానికి చెడ్డపేరు తెచ్చార న్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి రాజూనా యక్‌తో పాటు బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**కళాకారులపై దాడులు హేయమైన చర్య**

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గూండాల్లా ప్రవర్తిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్త లపై దాడులకు దిగుతున్నారని బీఆర్‌ఎస్ నాయకులు స్పష్టం చేశారు. గురువారం స్థానిక మంజునాథ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ కౌన్సి లర్ మధుసూ దన్‌రావు యాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు దామో దర్‌రెడ్డి, పర్సాపూర్ సర్పంచ్ సయ్యద్ అంజద్, కళా కారుల సంఘం నాయకురాలు అన్నుబాయిలు మాట్లాడారు. కళా కారులకు పార్టీలతో ప్రమేయం ఉండదని, రోజువారి కూలీపై కళాప్రదర్శనతో జీవనం సాగిస్తారని అటువంటి వారిపై దౌర్జన్యానికి పాల్పడటం శోచనీయమన్నారు. బుధవారం మండలంలోని ఖాజాఅహ్మద్‌పల్లి గ్రా మంలో ఎన్నికల ప్రచారాన్ని ముగించుకొని కొడంగల్ వస్తుండగా, కాంగ్రెస్ గుండాలు పథకం ప్రకారం పత్తి పంట మధ్యన కాపుకాసి ప్రచార రథాన్ని ధ్వంసం చేయడమే కాకుండా కళా కారులపై దాడి చేశారన్నారు.

## ప్రచార పర్వం..



కొడంగల్, నవంబరు 16: కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే అభివృద్ధి, ప్రజా సంక్షేమం కుంటుపడుతుందని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.గురువారం మున్సిపల్ పరిధి లోని కొండారెడ్డిపల్లి గ్రామంలో కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేశ్‌బాబులతో కలిసి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతు గా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పరిగి: నారాయణపూర్‌లో ప్రచారంలో ఎంపీపీ అరవిందరావు


మల్కాయ్‌పేట్‌తాండలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ హరిప్రియ

పరిగి, నవంబర్ 16: సీఎం కేసీఆర్ పాలనలోనే పేద వారికి భరోసా దక్కిందని పరిగి ఎంపీపీ కరణం అరవిందరావు, జడ్పీటీసీ హరిప్రియ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వెంకటయ్య, ఎంపీటీసీ ఉమాదేవిపేర్కొన్నారు. గురు వారం పరిగి మండలంలోని నారాయణపూర్, మల్కాయ్‌పేట్‌తాండ, హీర్యానాయక్ తండాల్లో వేర్వేరు వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దోమ, నవంబర్ 16: దోమ మం డల పరిధిలోని గుండాల గ్రామ పం చాయితీ అనుబంధ తండాలో మం డల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుభాష్ నాయక్, తెలంగాణ ఉద్యమకారుడు దొడ్ల నర్సింహులుతో కలిసి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ ఎస్ అభ్యర్థి మహేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## స్పోర్ట్స్ డ్రెస్‌లను అందజేసిన పూర్వ విద్యార్థి




కులకచర్ల, నవంబర్ 16: ముజాహిద్‌పూర్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి కాకి గోపాల్ విజయలక్ష్మి గురువారం పాఠశాలకు 20 స్పోర్ట్స్ డ్రెస్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాములు, పీడీ వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.